ప్రజాశక్తి

ఆదివారం 5 జనవరి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

విద్యతోనే పేద విద్యార్థులకు గుర్తింపు

- రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం
- సంతమాగులూరులో మంత్రి గొట్టిపాటి రవికుమార్
- కనిగిరిలో కలెక్టర్ అన్సారియా విద్యార్థులతో కలిసి భోజనం

మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్య ప్రసాద్

సంతమాగులూరులో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి -రేపల్లె

విద్యతోనే పేద విద్యార్థులకు గుర్తింపు వస్తుందని, ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో డ్రాప్ అవుట్స్ ను అరికట్టడంతో పాటు విద్యార్థుల మంచి భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర అభివద్ధి, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థుల సర్వతో ముఖాభివద్ధికి నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు ఆహ్లాదకరమైన పరిసరాలను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో 1971 మంది ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నట్లు చెప్పారు. వీరిలో 744 మంది బాలురు కాగా బాలికలు 1227 మంది ఉన్నట్లు తెలిపారు. రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 129 మంది విద్యార్థులు ఇంటర్ చదువుతున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ రామలక్ష్మి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కష్ణకుమారి, తహశీల్దారు శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనిగిరిలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

సంతమాగులూరు : పేద విద్యార్థుల ఆకలి తీర్చేందుకే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సంతమాగులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం ఏర్పాటు చేసి సభలో మంత్రి మాట్లాడుతూ కళాశాలకు కావాల్సిన అన్ని వసతులను సమకూరుస్తామన్నారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా, ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులే ఇంజినీర్, మెడిసిన్ వంటి అధిక సీట్లు సాధించి ఆదర్శ కళాశాలలుగా గుర్తింపు తేవాలన్నారు. స్థానిక ఎస్‌సి హాస్టల్ అభివద్ధికి నిధులు కేటాయించామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పి. శివ నాగలక్ష్మి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జూనియర్ కాలేజీ ఉత్తీర్ణత శాతం 60 శాతం నుంచి 80 శాతం వరకు పెంచామన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 62 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి మరియు స్త్రీ శక్తి రుణాలు రూ.7.51 కోట్ల చెక్కును అందజేశారు. అనంతరం ▶ 2లో

పంట కాలువలకు మరమ్మతులేవీ..?

- చిల్లచెట్లకు మూసుకు పోయిన వైనం
- చివరి భూములకు అందని నీరు
- రైతులకు తప్పని కష్టాలు

ముళ్లచెట్లతో మూసుకు పోయిన పంట కాలువ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంట కాలువల మరమ్మతుల కోసం నిధులు విడుదల చేసింది. అయితె ఎక్కడా పనులు చేపట్టిన దాఖాలాలు లేవు. ఇటీవల బాపట్ల జిల్లాలోని కష్ణా పశ్చిమ డెల్టా, సాగర్ కాలువ పరిధిలోని మేజర్, మైనర్ పంట కాలువల సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. కొత్త సంఘాలు కొలువు తీరాయి. ఈ నేపథ్యంలో పంట కాలువలకు మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. కష్ణా పశ్చిమ డెల్టాలోని దుగ్గిరాల లాకుల నుంచి చినగంజాం వరకూ ఉన్న కొమ్మమూరు కాలువ జిల్లాలోని పంట పొలాలకు అత్యంత ముఖ్యమైనది. ఈ కాలువకు అనుబంధంగా అనేక పంట కాలువలు ఉన్నాయి. గత ఐదేళ్లుగా ఈ కాలువకు పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టలేదు. భారీవర్షాల కారణంగా కాలువలకు గండ్లు పడిన సమయాల్లో అరకొరగా మరమ్మతులు చేపట్టారు. చాలా చోట్ల కట్టలు కోతకు గురై బలహీనంగా ఉన్నాయి. కాలువల్లో గుర్రపు డెక్క, జమ్ము, ముళ్ళ చెట్లు పెరిపోయాయి. అవి నీటి ప్రవాహానికి అంతరాయం కలిగిస్తున్నాయి. ఫలితంగా చివరి భూములకు సాగు నీరు అందే పరిస్థితి లేదు. సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో పంట కాలువల పూర్తి మరమ్మతులపై సంఘాలు దృష్టి సారించాల్సిఉంది, కష్ణా పశ్చిమ డెల్టా, సాగర్ కాలువ పరిధిలోని మేజర్, మైనర్ పంట కాలువల స్థితిగతుల గురించి అధికారుల కన్నా రైతులకే అవగాహన ఉంటుంది. పంట కాలువల మరమ్మతుల కోసం జిల్లాకు నిధులు మంజూరైన నేపథ్యంలో కాలువల ప్రాధాన్యతల మేరకు పనులు చేపట్టాల్సి ఉంది.

బిల్లులు రాక పనులు చేపట్టేందుకు ముందుకు రాని కాంట్రాక్టర్లు

గత వైసిపి ప్రభుత్వ హయాంలో బిల్లులు విడుదల కాక కాంట్రాక్టర్లు పనులు చేపట్టేందుకు ముందుకు రాలేదు. వేసవి కాలం లోనే అన్ని పంట కాలువల మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం రూ.19 కోట్ల అంచాలతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే టెండర్లు పిలిచి పనులు చేపట్టాల్సి ఉంది. అంతకుముందు చేసిన పనుల తాలూకు బిల్లులు సకాలంలో రాలేదు. బిల్లులు ఏ అరకొర గానే వచ్చాయి. ఈనేపథ్యంలో పంట కాలువల మరమ్మతులకు ఎవరు ముందుకు రాలేదు.

ప్రస్తుతం విస్తృతంగా వర్షాలు కురిసి సాగునీరు పుష్కలంగా విడుదల చేస్తున్నారు. అయితే దిగువ ప్రాంతాలకు సాగునీరు సక్రమంగా చేరడం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలువల దెబ్బ తినడంతో తాత్కాలిక పునరుద్ధరణ పనులకు రాష్ట్రప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఎన్ఎస్‌పి కాలువలకు అత్యవసరంగా 48 పనులకు రూ 2.07కోట్ల, పశ్చిమ డెల్టా కింద పనుల కోసం రూ 9.48 కోట్లు ▶ 2లో

విపత్తులను ధైర్యంగా ఎదుర్కోవాలి

ఎన్‌డిఆర్ఎఫ్ కమాండర్ ముఖేష్‌కుమార్

విపత్తుల నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు ▶ 3లో

శ్యామూల్ అంత్యక్రియల్లో పాల్గొన్న నేతలు

శామ్యూల్ మృతి ఉద్యమాలకు తీరని లోటు

▲ 8లో

విద్యతోనే పేద విద్యార్థులకు గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి

ప్రజల నుంచి ఫిర్యాదుల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ చంద్రశేఖర్, డిఇఒ పురుషోత్తం, ఎంఇఒ కోటేశ్వరరావు, తహశీల్దారు రవిబాబు, ఎంపిడిఒ జ్యోతిర్మయి, ఎంపిఎం హనుమంతరావు, ఎంపిపి యలమంద, సర్పంచి నాగేశ్వరరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, మండల సమైక్య అధ్యక్షురాలు నాగబోతు సుజాత, చేవూరు వాసు రెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, తేలప్రోలు రమేష్, గాలయ్య, సన్నెబోయిన గురు యాదవ్, రామారావు పాల్గొన్నారు.

కనిగిరి : విద్యార్థులకు నాణ్యమైన బోధనతోపాటు వారి ఆరోగ్యంపైనా ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టినట్లు కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. స్థానిక ప్రభుత్వం జూనియర్ కళాశాలలో 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే డార్టక్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడానికి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకమన్నారు. డ్రగ్స్, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహా రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన సంస్కరణలు చేపట్టిందన్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాల అభివద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు తాను కల్పిస్తానని అన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కేశవర్ధన్ రెడ్డి, డిఎల్‌డిఒ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గపూర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్ : ఇంటర్మీడియట్ విద్యార్థు లకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయటం శు భ ప రి ణా మం మం ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల అస్తవ్యస్త పాలనలో దెబ్బతిన్న ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారన్నారు.అనంతరం ఎమ్మెల్యే దామచర్ల, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ విద్యార్థులకు అన్నం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ ఏ.కిరణ్ కుమార్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, టిడిపి నాయకులు శ్రీరామమూర్తి, స్థానిక కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ, జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

పంట కాలువలకు మరమ్మతులేవీ..?

(మొదటిపేజీ తరువాయి)

నిధులు విడుదలయ్యాయి. మరో రూ.10 కోట్ల అంచనాలతో కూడిన ప్రతిపాదనలు ఉన్నాయి .సాగునీటి సంఘాల నేతృత్వంలో ఆ పనులు చేపట్టేలా నూతనంగా జీవో విడుదల చేయాల్సి ఉంది. పంట కాలువల మరమ్మతులు చేసి నీటి విడుదల సామర్థ్యం పెరిగేలా కషి చేయాల్సి ఉంది.గతంలో కాలువల పర్యవేక్షణకు లస్కర్లు ఉండేవారు. చాలా కాలంగా ఈ పోస్టుల భర్తీ లేదు. ఎక్కువ మంది ఉద్యోగ విరమణ చేశారు. తాజాగా 128 లస్కర్ పోస్టులను భర్తీ చెయ్యాల్సి ఉంది. నీటి తీరువా వసూళ్ళు కూడా చాలా కాలంగా నిలచిపోయాయి. నీటి తీరువా వసూలు చేసి ఆ నగదులో లస్కర్లను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. పంట కాలువలు పటిష్టంతో పాటు, గట్లు బలోపేతం చేయాలి. కాలువల్లో పూడికతీత, చెట్లు, తూటి కాడ తొలగించాల్సి ఉంది. కాలువల నిర్వహణ సక్రమంగా ఉంటే పంట భూములకు నీరు చేరి రైతులకు మేలు జరుగుతుంది.ఈ నేపథ్యంలో అవసరమైన మేరకు నిధులు విడుదల చేసి పనులు చేపట్టాల్సి ఉంది.

ఉజ్వల భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన భోజనం

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజనం అందిస్తోందని మాజీ ఏఎంసీ ఛైర్మన్ జి రామయ్యచౌదరి అన్నారు. శనివారం కొండపిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అధికారులు, నాయకుల చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా అతిథులుగా వచ్చిన వారిని ప్రిన్సిపాల్, అధ్యాపకులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం మాజీ ఏఎంసీ ఛైర్మన్ జి రామయ్యచౌదరి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అభ్యసనం పట్ల ఆసక్తి పెరిగి మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అతిథులుగా వచ్చిన వారు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పి మురళి, ఎంఈవో-2 రామారావు, నాయకులు బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, టి కృష్ణారెడ్డి, ఎస్ ప్రేమ్‌కుమార్, మండలంలోని నాయకులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పొన్నలూరు: పొన్నలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ రాజేంద్రబాబు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు మనందరమూ కృతజ్ఞతలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాదు, మాజీ సర్పంచ్ పళ్లబోతు ప్రసాదు, మండవ మురళి, పాలపోతు రమేష్, ఎంఈఓ రవిచంద్రబాబు, హైస్కూల్ హెడ్మాస్టర్ వెంకట్రావు, కాలేజీ అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి: కమిషనర్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మునిసిపాలిటీ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో వివిధ రకాలైన సేవలు అందించే వారి కోసం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు శనివారం ఓ ప్రకటనలో కోరారు. ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ఎసి, గీజర్, టివి, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ రిపేరు చేసేవారితో పాటు బ్యూటీషియన్ (స్త్రీలు మరియు పురుషులు)లకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్ఎస్‌డిసి ద్వారా శిక్షణ ఇచ్చిన తరువాత సర్టిఫికెట్‌తో పాటుగా అర్హత పొందిన వారికి హోం ట్రైనింగ్ ఫ్లాట్ ఫారం ద్వారా ఆన్ బోర్డ్ చేసి జీవనోపాధి కల్పిస్తున్నామన్నారు. ఈ నెల 8వ తేదీ లోగా మెప్మా కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. పూర్తి వివరాల కోసం 7901610241, 7901610232, 7901610223 సెల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని కోరారు. దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పాన్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు అందజేయాలని కోరారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక ఎస్‌టి కాలనీలో శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. మండల టిఎన్‌టియుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, టిడిపి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎన్ మాధవీలత తదితరుల ఆధ్వర్యంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.

5,6 తేదీలలో మిశ్రా పర్యటన

ప్రజాశక్తి-కొండపి

ఎస్సీ వర్గీకరణ మీద రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా ప్రకాశం జిల్లా పర్యటన జనవరి 5,6 తేదీల్లో ఉంటుందని తహశీల్దారు పి మురళి తెలిపారు. 6వ తేదీ ఒంగోలు ప్రకాశం భవన్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎస్సీ ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తారని అన్నారు. ఈ విషయాన్ని అన్ని ఎస్సీ కాలనీల్లో ప్రచారం చేయాలని వీఆర్వోలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 372/2020

దోనపాటి నడిపి పుల్లయ్య ...వాది

వర్సస్

అలసందలపల్లి రంగమ్మ చనిపోతే
ఆమె వారసులు D2 to D5
బోయలకుంట్ల నడిపి రంగమ్మ వగైరాలు ...ప్రతివాదులు

To :

ప్రతివాదుల చిరునామా :

D2) బోయలకుంట్ల రంగమ్మ భర్త వెంకటేశ్వర్లు, తల్లి అలసందలపల్లి రంగమ్మ బోయలకుంట్ల గ్రామం, గాజులపల్లి మండలం, నంద్యాల జిల్లా.
ప్రస్తుతం: అక్కపల్లి గ్రామం, దద్దవాడ పంచాయతీ, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.
D3) యడవల్లి పిచ్చమ్మ భర్త గాలయ్య, తల్లి అలసందలపల్లి రంగమ్మ, యడవల్లి గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
D4) సంజామల బాల రంగమ్మ భర్త వెంకట రంగం, తల్లి అలసందలపల్లి రంగమ్మ, అక్కపల్లి గ్రామం, దద్దవాడ పంచాయతీ, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ వగైరాలపై దావా ప్లయింటు పరిహారం కోరుతూ దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 06-01-2025 వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకి నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 03-01-2025 **ఇట్లు**

శ్రీ బి.డి గిరి
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.
వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 15/2024 ఇన్ ఐ.ఎ. 478/2022 ఇన్ ఓ.ఎస్. 2/2019

కొల్లి శైల కుమారి ...డి.హెచ్.ఆర్

వర్సెస్

వడ్లమాని వెంకటనారాయణమ్మ ...జె.డి.ఆర్

టు,

వడ్లమాని వెంకటనారాయణమ్మ
భర్త: వెంకటేశ్వర్లు
నివాసం: ఇంటి నెం: 13-10, ఖాజీవీధి,
కంభం గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.ని జె.డి.ఆర్.పై ఇ.పి. షెడ్యూలు ఆస్తి వేలం నిమిత్తం డి.హెచ్.ఆర్. సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దాఖలు చేసినది. కోర్టు వారు ఆర్డర్ 21 రూల్ 66 సి.పి.సి. నోటీసులు జె.డి.ఆర్.కు పంపగా ముట్టని కారణంగా పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై కోర్టులో స్వయముగా లేదా వకీలు ద్వారాగానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తేదీ: 21-01-2025 ఉదయం 10:30 గంటలకు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 21-01-2025

మార్కాపురం **ఇ. శారద,**
అడ్వకేట్,
మార్కాపురం.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి. నెం.29/2023

జమిలి శ్రీనివాసరావు ...పిటిషనర్

Vs

ఆరేటి వెంకట్రావు మరియు వగైరా... రెస్పాండెంట్లు

టు

రెస్పాండెంటు నెం -1

ఆరేటి వెంకట్రావు, తండ్రి: చినముసలయ్య,
ఆర్/ఓ. టీచర్స్ కాలనీ,
దర్శి టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల పిటిషన్ లో కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. అందు వలన శ్రీ కోర్టు వారు పై పిటిషన్ లో మీ యొక్క నోటీసులు నిమిత్తం తేది:09.01.2025 కి వాయిదా వేసినారు. సదరు తేదీన మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా కానీ పై కోర్టులో ఉదయం గం.10.30నిలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమందు పై కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 09.01.2025

ఇట్లు
గడ్డి శ్రీనివాసులు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.NO 7/2024 in O.S.NO 172/2022

మానుకొండు అలియాస్ మానుకొండ సుబ్బారావు ...డి.హెచ్.ఆర్

వర్సస్

అయ్యపురాజు రాజేంద్ర కుమార్ ...జె.డి.ఆర్

To

జె.డి.ఆర్ / ప్రతివాది చిరునామా :

అయ్యపురాజు రాజేంద్ర కుమార్
తండ్రి చలపతి రావు,
బ్రాహ్మణ వీధి, కొమరోలు టౌన్,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు అర్జీలోని డిహెచ్ఆర్, నీపై అమలు అర్జీ పరిహారం కోరుతూ అమలు అర్జీని పై కోర్టునందు దాఖలు చేసినందున, సదరు అమలు అర్జీలో నీవు పైకోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 08-01-2025 వతేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగ గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలంటే తెలుపుకునేది లేనిచో నీ పరోక్షమందు సదరు అమలు అర్జీని విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 03-01-2025 **ఇట్లు**

శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్,
శ్రీ బి.డి గిరి.
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

పొలం ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా జె.పంగులూరు మండలం రాంకూరు గ్రామంలో నివాసం ఉండే కమ్మ హరిబాబు తండ్రి సీతారామయ్య మార్టూరు మండలం వలపర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని డాక్యుమెంట్ నంబర్ 1678/1992 లో ఉన్న 4-00 ఎకరాలు పొలం ఒరిజినల్ రిజిస్టర్ డాక్యుమెంట్ జిరాక్స్ తీయు నిమిత్తం మార్టూరు లో బైక్ పై వెళుతుండగా పోయినవి. దొరికినవారు క్రింది చిరునామాకు తెలుపగలరు.

కమ్మ హరిబాబు
తండ్రి సీతారామయ్య
కమ్మ వారి వీధి, రాంకూరు గ్రామం
జె పంగులూరు (మండలం), బాపట్ల జిల్లా
సెల్: 94419 53878

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO: 11/2024

నటవ శ్వేతా ...వాది

వర్సస్

యల్లా యోగయ్య మరియు ఇతరులు ..ప్రతివాదులు

టు,

ప్రతివాదుల చిరునామా:

4వ (ప్రతివాది) యల్లా రమణ
తండ్రి యల్లా యోగయ్య,
వయసు సుమారు 35 సంవత్సరాలు, హిందూ,
వ్యవసాయం, నివాసి 7-10-14, 7వ వార్డు,
ఏబీఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.
5వ (ప్రతివాది) యల్లా వినోద్
తండ్రి యల్లా యోగయ్య,
వయసు సుమారు 32 సంవత్సరాలు, హిందూ,
వ్యవసాయం, నివాసి 7-10-14, 7వ వార్డు, ఏబీఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.
6వ (ప్రతివాది) యల్లా వెంకటలక్ష్మి
తండ్రి యల్లా యోగయ్య,
వయసు సుమారు 30 సంవత్సరాలు, హిందూ,
గృహిణి, నివాసి 7-10-14, 7వ వార్డు,
ఏబీఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 7వ తేదీ జనవరి నెల 2025 సం॥ లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 03-01-2025 **ఇట్లు**

శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

దావా సమను

(సి.పి.సి. ఆర్డర్ 5 రూల్ 1 మరియు 5)

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 432/2024

Reddepogu Guruvaiah ...Plaintiff

Vs

1. Kongali Rajesh Kumar
2. Arey Nathaniyelu ...Defendants

To:

D1
Kongali Rajesh Kumar,
S/o. Late Jaya Kumar, aged 39 years,
Resident of D.No. 1-203/D-11A,
Bapuji Colony West,
Markapur Town and Mandal,
Prakasam District.

D2
Arey Nathaniyelu, S/o Ananda Rao,
aged 56 years, Resident of Kothapalli
Village, Markapur Mandal,
Prakasam District.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం, మీరు పై కోర్టులో, పై నెంబరున దావా దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై మీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, అవి మీకు ముట్టని కారణము చేత ఈ పేపరు దావా సమను ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 20-01-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలయజేసు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 20-01-2025 **P. Satyanarayana,**
మార్కాపురం **K.Guravaiah,**
P.Naveen, Advocates for Plaintiff,
Markapur.
Cell No. : 9951634952.

ప్రజాశక్తి
ఆదివారం 5 జనవరి 2025

మార్టూరులో దొంగల ముఠా హల్‌చల్

సీసీ కెమెరాలు పగలగొట్టి అపార్టుమెంట్‌లో సంచారం

చోరీకి విఫల యత్నం.. పోలీసుల రాకతో పరార్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మార్టూరులో దొంగల ముఠా మారణాయుధాలతో హల్‌చల్ చేసింది. ముగ్గురు యువకులతో కూడిన దొంగల ముఠా స్థానిక నాగరాజు పల్లి రోడ్డులోని అపార్ట్‌మెంట్, దాని ఎదురుగా ఉన్న ఓ గృహంలో సిసి కెమెరాలు పగలగొట్టి చోరీకి విఫలయత్నం చేశారు. బీట్ పోలీసుల రాకతో అక్కడి నుంచి ఉడాయించారు. మార్టూరు పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం.. పగలు రాత్రి తేడా లేకుండా గ్రానైట్ లోడులను తరలిస్తూ నిత్యం రద్దీగా ఉండే నాగరాజు పల్లి రోడ్డులో శనివారం వేకువజామున ముసుగులు ధరించిన ముగ్గురు వ్యక్తులు చేతిలో కర్రలు, రోకలిబండ చేతబట్టి స్థానిక మల్లికార్జున అపార్టుమెంట్‌లో ప్రవేశించారు.

రోడ్డుపై మారణాయుధాలతో తిరుగుతున్న దృశ్యం

అక్కడ ఉన్న సిసి కెమెరాలను చాలావరకు ధ్వంసం చేసి అపార్టుమెంట్‌లోని ఫస్ట్ ఫ్లోర్‌లో యథేచ్ఛగా సంచరిస్తూ.. ప్రతి ఇంటిని పరిశీలిస్తూ దొంగతనం చేయడానికి విశ్వప్రయత్నం చేశారు. వీలుకాకపోవడంతో అపార్టుమెంట్ ఎదురుగా ఉన్న మరో ఇంటి తాళాలు పగలగొట్టి అందులోకి ప్రవేశించారు. ఆ ఇంటి యజమాని ఊర్లో లేకపోవడంతో వారికి అక్కడ కూడా ఏమి దొరక్కపోవడంతో తిరిగి క్రిందికి వచ్చే సమయంలో మార్టూరు పోలీస్‌లు బీట్ డ్యూటీకి అదే మార్గంలో విజిల్స్ వేస్తూ వస్తున్న విషయం గమనించి ముగ్గురు దుండగులు అక్కడినుండి ఉడాయించారు. ఇంత జరిగినా తెల్లవారే వరకు ఎవరికీ ఈ విషయం తెలియకపోవడం గమనార్హం.

ఎలా బయటపడింది ...

అపార్టుమెంట్ ఎదురుగా ఉన్న ఇంటి తలుపులు తెరిచి ఉండటం గమనించిన స్థానికులు లోపలి వెళ్లి పరిశీలించగా తలుపులు పగలగొట్టి ఉంది. వెంటనే సిఐ మాదినేని శేషగిరి రావుకి సమాచారమిచ్చారు. కర్ణాటకలో ఉన్న ఇంటి యజమాని దండా నాగేశ్వరరావుకు విషయం తెలియజేసారు. అసలేం జరిగిందో తెలుసుకుందామని అపార్టుమెంట్ లోపల ఉన్న సిసి కెమెరాలను పరిశీలించగా వాటి వైర్లు తెంపి ఉండటాన్ని గుర్తించారు. సిసి ఫుటేజ్‌ని పరిశీలించగా అసలు విషయం బయటపడింది. చేతిలో కర్రలు, రోకలిబండ, రాడ్లతో అపార్టుమెంట్ ఫస్ట్‌ఫ్లోర్‌లో దొంగలు తిరుగుతున్న దృశ్యాలు అందులో వెలుగుచూశాయి. అన్ని ఇళ్లకు లోపల తాళాలు వేసి ఉండటం పొరపాటున ఎవరైనా తలుపులు తీసి ఉంటే వారిపై దొంగలు విచక్షణ రహితంగా దాడికి ప్రయత్నించే ఉండేవారని అపార్టుమెంట్లో నివాసం ఉండే వారు భయందోళనకు గురయ్యారు. జరిగిన

అపార్టుమెంటులో సంచరిస్తున్న దుండగుడు

ఘటనపై మార్టూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బీట్ పోలీసుల రాకతో...

హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, ఇతర కానిస్టేబుల్స్‌తో కలిసి బీట్ డ్యూటీ నిర్వహిస్తున్నారు. యాదృచ్ఛికంగా నాగరాజుపల్లి రోడ్డులో వీరు విధులు నిర్వహిస్తుండగా పోలీస్‌ల రాకను గమనించిన దుండగులు అక్కడి నుంచి పరుగులు పెడుతూ ఉడాయించారు. ఈ ఘటనలన్నీ మల్లికార్జున అపార్టుమెంటులో దొంగలు ధ్వంసం చేసిన మరో సిసి కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలు వెలుగుచూడటంతో అందరు ఉలిక్కిపడ్డారు. దొంగలు చోరీకి ప్రయత్నించిన ఇంటి యజమాని దండా నాగేశ్వరరావు కర్ణాటక రాష్ట్రంలో ప్రతి ఏటా ప్రత్తి పండిస్తు ఉంటారు. స్థానికంగా ఉన్న బంధువులను ఆ ఇంట్లో ఉంచి వారు వెళుతుంటారు. అదే ఇంట్లో ఇప్పటికే పలుమార్లు దొంగలు చోరీకి పాల్పడటం గమనార్హం. పోలీసులు స్పందించి మార్టూరులో దొంగతనాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం మండలంలోని హజరత్ గూడెంలో శనివారం విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సుధీర్(24) కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు యువకుడిని హుటాహుటిన కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే యువకుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారితో తల్లి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని అక్కయ్యపాలెం గ్రామానికి చెందిన ఓ మహిళ తన రెండేళ్ల కూతురితో అదృశ్యమైంది. ఈ సంఘటన శనివారం వెలుగు చూసింది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 31వ తేదీ స్థానికంగా ఉన్న చర్చిలో ప్రార్థన కోసం ఇంటి నుంచి రెండేళ్ల కుమార్తెతో తల్లి బయలుదేరి వెళ్లింది. తెల్లవారిన తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వారిని, చర్చి సిబ్బందిని, బంధుమిత్రులను వాకబు చేశారు. మూడు రోజులగా జాడ కానరాక పోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. తల్లి వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వేటపాలెం ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు.

పొలం వద్ద రోదిస్తున్న బాధితురాలు

మినుము పంట దగ్ధం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల మండలంలోని ఈతేరులో మినుము పంట దగ్ధమైంది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటనలో పంట మొత్తం కాలి బూడిద కావడంతో రైతులు శ్రీనివాసరావు, లక్ష్మి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈతేరుకు చెందిన రైతు శ్రీనివాసరావు 8 ఎకరాల్లో మినుము సాగు చేశారు. మినుము పంట లేత దశలో ఉండడంతో ఎకరానికి రూ.7 వేల నుంచి 8 వేల వరకు నష్టం వాటిల్లిందని చెప్తున్నారు. ప్రమాదవశాత్తు జరిగిందా? గుర్తుతెలియని వ్యక్తులు ఈ చర్యకు పాల్పడ్డారా? అనే విషయం తెలియాల్సి ఉంది. కళ్ళముందే కాలి బూడిదైన మినుము పంటను చూసి రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

విపత్తులను ధైర్యంగా ఎదుర్కోవాలి

ఎన్‌డిఆర్ఎఫ్ కమాండర్ ముఖేష్ కుమార్

ప్రజాశక్తి-వేటపాలెం

విపత్తులు సంభవించినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని ఎన్‌డిఆర్ఎఫ్ కమాండర్ ముఖేష్ కుమార్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి హైస్కూల్‌లో వి.వి.యన్.ప్రసన్న కుమార్ 10వ బెటాలియన్ ఎన్‌డిఆర్ఎఫ్ ఆదేశాల మేరకు టీం కమాండర్ ఇన్‌స్పెక్టర్ ముఖేష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

వేటపాలెంలో సీపీఆర్ చేసే విధానాన్ని వివరిస్తున్న సిబ్బంది

కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, భూకంపాలు వచ్చినప్పుడు, వరదలు వచ్చినప్పుడు ఎలా ఎదుర్కోవాలో వివరించి చూపించారు. సి.పి.ఆర్. చేసే విధానం, స్కూల్ సేఫ్టీ గురించి కూడా చేసి చూపించారు. పాఠశాలకు ప్రథమ చికిత్సకి సంబంధించిన కిట్టు ఒకటి, అవగాహనను కల్పించే సి.డి, పెన్‌డ్రైవ్ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యన్.డి.ఆర్.ఎఫ్. ఏ.యస్.ఐ. మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్ జగదీష్, ప్రధానోపాధ్యాయులు మెదబలిమి శేఖర రావు, స్కూల్ స్టూడెంట్స్ ఓల్డ్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారాయణ, బండ్ల శ్రీను, బోయిన సుబ్బారావు, బుద్ది మోహన్ రావు, ఉమ్మిటి వేణుగోపాలరావు, గుంటూరు శివశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విపత్తులకు సంబంధించి శిక్షణ ఇచ్చినందుకు ఆఫీసర్లను శాలువాతో సత్కరించి, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

చీరాల: ఎన్‌డిఆర్ఎఫ్ 10వ కమాండెంట్ వి.వి.ఎన్ ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు స్థానిక పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో విపత్తు నిర్వహణపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు, మానవ సంబంధ తప్పిదాల కారణంగా ఆపదలు సంభవించిన

చీరాలలో సేఫ్టీ కిట్ అందజేస్తున్న అధికారులు

పుడు మనం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో ఎటువంటి భద్రత చర్యలు తీసుకోవాలో వివరించారు. సీపీఆర్ విధానాన్ని ముఖేష్ కుమార్ బృందం చేసి చూపించారు. అత్యవసర పరిస్థితుల్లో పౌరులుగా మన బాధ్యతలను గుర్తుంచుకోవాలన్నారు. విపత్తు సమయంలో దగ్గర ఉంచుకోవలసిన వస్తువుల కిట్‌ను పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో టీం కమాండర్ ఇన్‌స్పెక్టర్ ముఖేష్ కుమార్, మద్దినేని జగదీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు, కె.రాజేంద్రప్రసాద్, యన్నం యల్లమందేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-బాపట్ల

రోడ్డు ప్రమాదానికి గురై గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్షతగాత్రుడు కుటుంబ సభ్యులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయం అందజేసినట్లు ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి తెలిపారు. బాపట్ల మండలం గోపాపురంకు చెందిన దండమూడి ఆనంద్ గత నెలలో రోడ్డు ప్రమాదానికి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు రూ.5 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, షేక్ కరీం, యాశం రాజా రమేష్, కొక్కిరాల సతీష్ పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌లో వివరాలు సరిచేసుకోవాలి

ప్రజాశక్తి-మెదరమెట్ల

కొరిశపాడు మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్ నాయకులు గ్రామాలలో పర్యటించి స్థానిక వీఆర్వోలను సంప్రదించి తమ కులాన్ని, విద్యార్హతలను సరిచేసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మారుతి ప్రసాద్ మాదిగ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మాదిగ జాతిని విజయ తీరాలకు తీసుకుపోతున్న మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పర్యటనలో భాగంగా ఏకసభ్య కమిషన్ రాజు రంజన్ మిశ్రాకు వినతి పత్రాలను ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తేళ్లే శ్రీనివాసరావు, అన్నంగి దేవ సహాయం, పాలపర్తి సురేష్ బాబు, వరగాన్ని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వర్క్‌షాపు

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో క్లౌడ్ కంప్యూటింగ్‌పై ఐదు రోజుల వర్క్ షాపును విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో రెండో సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు ఈ వర్క్‌షాపు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.జగదీశ్ బాబు తెలిపారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ట్రైనర్ సిహెచ్ గోపిరాజు ఆధ్వర్యములో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాపులో క్లౌడ్ ఆధునిక సాఫ్ట్వేర్ అప్లికేషన్ ఎలా ఉపయోగిస్తారో విద్యార్థులకు అవగాహన కల్పించారని తెలిపారు.

పాఠశాలలో డీఈవో తనిఖీ

ప్రజాశక్తి-బల్లికురవ

కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో భోజన వసతులను పరిశీలించారు. 20 రోజుల నుంచి వంటమనుషులు దుమ్మా కొట్టడంతో ఉపాధ్యాయులే వంట మనుషులుగా మారి విద్యార్థులకు వంట వార్పు చేస్తున్నారు. విద్యార్థులకు ఏ లోటు లేకుండా భోజనం వండి వారిస్తూ పాఠాలు కూడా బోధిస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న వాస్తవ పరిస్థితులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కుమారి డీఈవోకు వివరించారు. సిబ్బందిని నియమించడం ద్వారా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వమని తెలియజేశారు.

మాట్లాడుతున్న డీఈవో పురుషోత్తం

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

పర్చూరు: రోటరీ క్లబ్ పర్చూరు ఆధ్వర్యంలో, క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ సమక్షంలో మండలంలోని నాగులపాలెంకు చెందిన మూకిరి శైలజ అనే విద్యార్థినికి క్లబ్ సభ్యుడు పాబోలు వెంకటేశ్వర్లు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు పాబోలు వెంకటేశ్వర్లు, నాగభైరు శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోటా శ్రీనివాసరావు, శైలజ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం విద్యార్థులకు వరం

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న భోజనం ఒక వరమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. శనివారం పట్టణంలోని యార్లగడ్డ అన్నపూర్ణమ్మ గవర్నమెంట్ డిగ్రీ మహిళా కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలనేదే సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి జ్ఞాపికను బహూకరించిన కాలేజ్ యాజమాన్యం అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ హ్యాండ్లూమ్స్ చైర్మన్ సజ్జ హేమలత, మున్సిపల్ కమిషనర్ రషీద్, పొగడదండ రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్, మండల విద్యాశాఖ అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్ల: ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంతో కళాశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. శనివారం పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వికాసం కోసం ప్రభుత్వం తీసుకునే ప్రధానమైన చర్యల్లో కళాశాల విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం ఒకటని

విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

భోజనం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు

పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడానికి ఇది ఉపయోగ పడుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, టిడిపి నాయకులు నిజాం, మీరా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టంగుటూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు అన్నారు. పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోతుల మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యత విద్యార్థులకు అప్పజెప్పడం వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరగడానికి దోహదపడుతుందన్నారు. డొక్కా సీతమ్మ గురించి, ఆవిడ పేరు మీదుగా ప్రభుత్వం మొదలు పెట్టిన మధ్యాహ్న భోజన పథకం గురించి రామారావు వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం నిర్దేశించిన 'డ్రగ్స్ వద్దు బ్రో' గురించి విద్యార్థులు మాట్లాడారు. ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, అతిథులు మధ్యాహ్న భోజనాన్ని రుచిచూశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్.బి.సౌజన్య, చిడిపోతు వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకటసుబ్బయ్య, ఎంఈవోలు చెంచు పున్నయ్య, తన్నీరు బాలాజీ, హెచ్ఎం తులసి ప్రభ పాల్గొన్నారు.

వేమూరు: వేమూరులోని డీవీఆర్అండ్ ఎస్‌కెఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని శనివారం వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఇప్పటివరకు ఎక్కడలేని విధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్ల: పట్టణంలోని సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈవోలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు, కళాశాల ప్రిన్సిపాల్ జి.దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు పి.రమాదేవి, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బల్లికురవ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం శనివారం ప్రారంభమైంది. శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, ఉపాధ్యాయులు, ఎంవి ఫౌండేషన్ ప్రతినిధి హరిహర రెడ్డి, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

శింగరాయకొండ: శింగరాయకొండలోని ఏఆర్సీ అండ్ జివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సౌజన్య, ఎంపీడీవో డి.జయమణి, ఎంఈవో కత్తి శ్రీనివాసరావు, ఆవుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాపట్లలో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

వేమూరులో విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

పూర్ణచంద్రరావుకు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

దామచర్ల పూర్ణచంద్రరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మాజీ జడ్పీటీసీ దామచర్ల పూర్ణచంద్రరావు జన్మదిన వేడుకలు ఒంగోలులోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. టంగుటూరు, జరుగుమల్లి గ్రామాలకు చెందిన నాయకులు పూర్ణచంద్రరాబు జన్మదిన వేడులలో పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. పూర్ణచంద్రరావుని కలిసిన వారిలో మక్కెన వెంకటరావు, జరుగుమల్లి టీడీపీ అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, సీనియర్ టిడిపి నాయకులు ఈదర ప్రభాకరరావు, ఏలూరి రాంబాబు, కొమ్మాలపాటి వెంకటరావు, కొమ్మాలపాటి కృష్ణ, మెలకలపల్లి శ్రీనివాసరావు, దామచర్ల బసవయ్య, కాకుమాని శ్రీకాంత్, కాకుమాని శ్రీనివాసులు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాతలు

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ముండ్లమూరు

ముండ్లమూరు హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలలో పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి ఈ పుస్తకాలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ టి.రత్నరాజు, హెచ్ఎం మాధవి లత, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, వైసీపీ నాయకులు సూది దేవర అంజయ్య, చింత శ్రీనివాస్ రెడ్డి, బంక నాగిరెడ్డి, మేడికొండ జయంతి, సోమేపల్లి సుబ్బయ్య, అంబటి వెంకటేశ్వర్లు రెడ్డి, పాలే పోగు దక్లాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిష్ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ఎన్టీఆర్ ఫిష్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ, వినాయకపురం కొత్త కాల్వకట్టపై ఎన్టీఆర్ ఫిష్ మార్కెట్‌ను శనివారం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులు వెచ్చించి మార్కెట్ షెడ్లు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. మార్కెట్లో వర్తకులు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాపారం చేసుకోవాలన్నారు. సహజంగా చేపల మార్కెట్ అంటేనే రద్దీగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాచుక వీరభద్రయ్య, కర్ల శ్రీనివాసరావు, బొచ్చుల వెంకటేశ్వర్లు, పెరుగు భాస్కరరావు, పిచ్చుక భార్గవ్, డి.బాలకృష్ణ, జనసేన నాయకులు ఆర్యే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్‌కు అభ్యుదయ రైతు పురస్కారం

ప్రజాశక్తి-బల్లికురవ

ప్రకృతి వ్యవసాయంపై మక్కువతో కూరగాయల సాగుతో పాటు వ్యవసాయ ఉత్పత్తులు అధిక దిగుబడి సాధించిన దాట్ల శివశంకర్ ప్రసాద్‌కి శనివారం అభ్యుదయ రైతు పురస్కారం లభించింది. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో సంక్రాంతి సంబరాలులో భాగంగా నేస్తం ఫౌండేషన్, రైతు శిక్షణ కేంద్రం వారి ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని మంత్రి కింజారపు అచ్చెంనాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసాదును ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. బల్లికురవ నాలుగు రోజుల కూడలిలో ఈ సేవా కేంద్రం నిర్వహించడంతో పాటు సీజనల్ వారీగా వ్యవసాయంపై మక్కువతో కూరగాయల సాగుతో పాటు

అవార్డు అందుకుంటున్న ప్రసాద్

ఇతర పంటలను కూడా సాగు చేస్తూ అధిక దిగుబడును సాధించడం ద్వారా ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డు అందజేయడం మంచి పరిణామమని పలువురు కొనియాడారు.

ఆలపాటి విజయానికి కృషి చేయండి: మంత్రి

ప్రజాశక్తి-రేపల్లె

కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా, గుంటూరు జిల్లాల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభ్యర్థిగా ఎంపిక కావడం

మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్య ప్రసాద్

అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నాయకులు అనగాని శివప్రసాద్, ధర్మ తేజ, ప్రైవేట్ స్కూల్ యజమానులు, టీచర్లు, గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - రేపల్లె

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ పిలుపులో భాగంగా కార్మికులు ధర్నా నిర్వహించి రేపల్లె మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రేపల్లె అధ్యక్షులు డి.ప్రభాకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ సప్లై స్ట్రీట్ లైటింగ్ టౌన్ ప్లానింగ్ ,ఫిట్టర్, మెకానిక్, డ్రైవర్, టర్న్ కాక్, ఫంచరింగ్ వెల్డర్, పెయింటర్, గార్డెనర్, కంప్యూటర్ ఆపరేటర్, వెటర్నరీ, సెక్యూరిటీ గార్డ్స్, వాచ్‌మెన్స్ తదితర విభాగాలకు చెందిన సుమారు 13 వేల మంది కార్మికులు 20 నుండి 25 ఏళ్లుగా ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలు అందిస్తున్నారని తెలిపారు. అధ్యయన కమిటీ సూచించిన ఒప్పందాలను అమలుచేయాలన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. ప్రమాదకరమైన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ చెల్లించాలన్నారు. గత సమ్మెకాల ఒప్పందాలలో భాగమైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు డి.ప్రభాకరరావు, కార్యదర్శి ఎన్.రవిబాబు, శివ, రవి, రాఘవేంద్రరావు, రమేష్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఇంకా వెనుకబాటే..!!

- శిథిలమైన ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ ..
- దుర్భర జీవనం సాగిస్తున్న గిరిజనులు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్వాతంత్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచిపోయింది. ప్రపంచం సాంకేతిక రంగంలో పరుగులు తీస్తూ అభివృద్ధి పథం వైపు దూసుకుపోతోంది. అయినప్పటికీ దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని గిరిజన గూడేలు మాత్రం నేటికీ వెనుకబాటులోనే ఉన్నాయి. అభివృద్ధికి నోచక, కనీస సౌకర్యాలకు దూరమయ్యాయి. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా వారి జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదు. గత 25 ఏళ్ల కిందట నిర్మించిన ఇళ్లు శిథిలావస్థకు చేరాయి. కూలి పోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఆ ఇళ్లలో బిక్కుబిక్కుమంటూ గిరిజనులు జీవనం సాగిస్తూన్నారు. కొంత మంది వాటిలో ఉండలేక చెట్ల కింద తలదాచుకుంటున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని బిళ్లగొందిఏంట చెంచుగిరిజన గూడెంవాసుల గూడు కష్టాలు ఇవీ..

బిళ్లగొంది గిరిజన గూడెంలో..

యర్రగొండపాలెం మండల పరిధిలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని బిళ్లగొంది గిరిజన గూడెంలో 120 చెంచు కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారు. జీవనోధారం భారంగా మారడంతో అక్కడి నుంచి 95 కుటుంబాల వారు పోతురాజుపెంట, యంర్రపల్లి చెంచుగూడెంలకు వలస వెళ్లారు. ప్రస్తుతం ఆ గూడెంలో 25 కుటుంబాల వారు నివాసముంటున్నారు. గత 25 ఏళ్ల కిందట ఐటిడిఎ ఆధ్వర్యంలో 13 పక్కా గృహాలు నిర్మించారు. అందులోనే ఈ 25 కుటుంబాల వారు తలదాచుకుంటున్నారు. ఆ గృహాలు నిర్మించే సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో వాటిలో కొన్ని ఇళ్లు శిథిలమై కూలిపోయాయి. మరికొన్ని కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ క్రమంలో ఆర్‌డిటి 13 కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించింది. మిగిలిన 12 కుటుంబాల వారు పగుళ్ల ఇచ్చి, కూలేందుకు సిద్ధంగా ఉన్న గృహాలలోనే తల దాచుకుంటున్నారు. రాత్రులందు కూలుతాయయనే భయంతో చెట్ల కింద పడుకుంటున్నారు. పక్కా గృహాలు నిర్మించాలని అనేక సార్లు ఐటిడిఎ అధికారులను కోరినా పట్టించుకోలేదని గిరిజనులు వాపోతున్నారు.

శిథిలమైన ఇంట్లోనే ఉన్న గిరిజనులు

మౌలిక సదుపాయాలు కరువు..

ఈ గూడెంలో ఉన్న నాలుగు బోర్లలో ఒకటి మాత్రమే పని చేస్తోంది. మరమ్మతుల గురైన వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. నీటి కోసం కిలోమీటరు దూరం నడిచి వెళ్లి తెచ్చుకుంటున్నారు. రేషన్ సరకుల కోసం పది కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుంది. పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఐటిడిఎ ఆధ్వర్యంలో జరిగే ఉపాధి పనులను సైతం నిలిపివేశారు. చెంచులకు సైతం సాధారణ ఉపాధి పనులే కల్పిస్తున్నారు. దీంతో పనులు కూడా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి అధ్వానంగా మారింది. నడిచేందుకు వీలులేని పరిస్థితి ఉంది. గతంలో తారు రోడ్డు నిర్మాణానికి రూ.2.70 కోట్లు మంజూరైనా పనులు మమ అనిపించారు. గూడెం వరకు రోడ్డును నిర్మించలేదు. దీంతో గిరిజనులు రాత్రులందు నడిచి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంప చెట్లు పెరిగి రహదారి మూసుకు పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.

కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇల్లు

వ్యవసాయ భూములున్నా..

వ్యవసాయ భూములున్నా వాటిని అభివృద్ధి చేసుకునేందుకు ఐటిడిఎ సహకారం అందించ లేదు. కొన్ని భూములకు బోర్లు వేయించలేదు. మరికొంత మంది ఎప్పటి నుంచో సాగు చేసుకుంటున్న అటవీ హక్కుల చట్టం ద్వారా హక్కు కల్పించలేదు. పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయలేదు. దీంతో భూములున్నా ప్రభుత్వ సాయం పొందలేక పోతున్నారు. నీటి సౌకర్యం లేకపోవడంతో పంటలు సాగు చేయలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇల్లు ఎప్పుడు కూలుతుందో తెలియడం లేదు

భూమని బుచ్చయ్య, బిళ్లగొంది పెంట

ఇల్లు ఎప్పుడు కూలుతుందో తెలియదు. అధికారులు మా గురించి పట్టించుకోరు. నీటికి ఇబ్బందులు పడుతున్నాం. జబ్బు చేస్తే ఐదు కిమీ నడిచి వెళ్లాలి. వాహనం సౌకర్యం లేదు. భూములున్నా పండడం లేదు. ప్రభుత్వం చెంచులు గురించి పట్టించుకోవడం లేదు. అధికారులు గూడెంకు వచ్చిందే లేదు. రేషన్ బియ్యం కూడా సక్రమంగా అందడం లేదు.

అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు

భూమని అంకమ్మ, బిళ్లగొంది పెంట

సమస్యలు పరిష్కరిం చాలని ఐటిడిఎ అధికారులకు అనేక సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. కనీసం గూడెం వైపు కన్నెత్తి చూడటం లేదు. ఎప్పుడో నిర్మించిన పక్కా గృహాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. జన్‌మన్ పథకం ద్వారానైనా పక్కా గృహాలు మంజూరు చేసి చెంచు గిరిజనులకు వసతి కల్పించాలి. లేకుంటే ఉన్న చెంచు కూడా గూడేన్ని ఖాళీ చేయక తప్పదు.

మాట్లాడుతున్న ఎంఇఒ తిరుపతి కిశోర్‌బాబు

స్కౌట్ శిక్షణతో గుణాత్మకమైన మార్పు

ఒంగోలు ఎంఇఒ తిరుపతి కిషోర్ బాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్కౌట్ శిక్షణతో గుణాత్మకమైన మార్పు వస్తుందని ఒంగోలు ఎంఇఒ తిరుపతి కిషోర్ బాబు తెలిపారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న బేసిక్ కోర్స్ ఫర్ స్కౌట్ మాస్టర్స్ కార్యక్రమంలో ఎంఇఒ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ తాను ఎన్‌సిసి అధికారి శిక్షణకు వెళ్ళక ముందు, శిక్షణ తరువాత వచ్చిన మార్పులు, మారిన జీవన విధానం, క్రమశిక్షణ గురించి స్కౌట్ ఉపాధ్యాయులకు వివరించారు. పాఠశాలలో కూడా విద్యార్థులను శిక్షణ ద్వారా బాధ్యత గల పౌరులుగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. సంతనూతలపాడు ఎంఇఒ వెంకా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి స్కౌట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ తన్నీరు బాలాజీ మాట్లాడుతూ జనవరి 2 నుంచి8 వరకూ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు నిపుణులతో శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు డిఎల్. నారాయణ, బి.శివ నాగిరెడ్డి, కెవి.శేషారావు, పి.వెంకట్రావు, కె.రాము తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ శేషయ్య, డీన్ పి. సాయిరాం

'శ్రీచైతన్య' విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక మంగమూరులోని శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్(భేటిసమ్మన్-రిస్పెక్ట్ ద గర్ల్స్) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. తొలుత పాఠశాల వద్ద నుంచి బైపాస్ రోడ్డులోని ట్రాఫిక్ సిగ్నల్స్ వరకూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శేషయ్య మాట్లాడుతూ చిన్నతం నుంచి ఆటపిల్లలను గౌరవించడం నేర్పించాలని, వారితో మర్యాదగా నడుచుకోవడం నేర్చుకోవాలని, నైతిక విలువల పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనీల్, సయన్వకర్త శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ నాగమణి, డీన్ కె. సాయిరాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

ప్రజాశక్తి-అమృతలూరు

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడిఇపిఒ విజయలక్ష్మి తెలిపారు. కిషోర్ వికాసంపై సీడీపీవో విజయలక్ష్మి, ఏసీ డీపీవో విజయరాణి ఆధ్వర్యంలో శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ కిశోర బాలికల హ క్కులు, చట్టాలు, వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.మారుతి శేషమాంబ, ఎంఈఓ కె.రమేష్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ సిహెచ్ ధనుంజయ, ఏఎన్ఎంలు, జిఎంఎస్.కె లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శాంతి శ్రీ, జెవి రమణ, జి.శకుంతల, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

లిఫ్టులకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని లిఫ్టులకు మరమ్మతులు చేయించి రోగులకు అందు బాటులోకి తీసుకురావాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో ప్రతిరోజూ సుమారు 1600 నుంచి 1700 ఓపిలు నమోదు అవుతున్నట్లు తెలిపారు. 500 పడకలు కలిగిన ఈ ఆసుపత్రికి సుదూర ప్రాంతాల నుంచి పేదలు ఇక్కడికి వచ్చి వైద్యం చేయించ ుకుంటున్నారు. పసి పిల్లలు, వద్ధులు, వికలాంగులకు సంబంధించిన బెడ్స్ మొదటి అంతస్తు ,రెండో అంతస్తులో ఉన్నాయని తెలిపారు. లిఫ్ట్ లేని కారణంగా వీరు మెట్లు ఎక్కలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. హాస్పిటల్లో ఆపరేషన్ చేయించ ుకున్న పేషెంట్లను తరలించడానికి కూడా ఇబ్బందిగా ఉందన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేసిన ఆసు పత్రిలో మెయింటినెన్స్ సక్రమంగా లేకపోవడం విచారకరమన్నారు. జిల్లా అధికారులు ,ఆసుపత్రి యాజమాన్యం తక్షణమే స్పందించి ఆస్పత్రిలోని మూడు లిఫ్టులకు మర్మతులు చేయించి రోగులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఆసుపత్రిలో మంచినీటి సమస్య కూడా తీవ్రంగా ఉందన్నారు. తాగునీటి కోసం రోగులు వందల రూపా యలు వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొని ఉందన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పారిశుధ్య నిర్వహణ కూడా అధ్వానంగా ఉందని పేర్కొన్నారు. పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసు కోవాలని ఆయన కోరారు.

అక్షర వెలుగు వాచకాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

మహిళలకు చదవడం నేర్పించాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

డ్వాక్రా మహిళా సంఘాలలోని చదువురాని మహిళలకు చదవడం, రాయడం నేర్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక అక్షరాస్యతను,సాంకేతిక అక్షరాస్యతను నేర్పిచి వారి జీవన ప్రమాణాలను మెరుగుదలకు కృషి చేయాలన్నారు. డ్వాక్రా సంఘాలలోని మహిళల కోసం వయోజన విద్యా శాఖ, సెర్ప్ చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించిన అక్షర వెలుగు వాచకాలను కలెక్టరు శనివారం ఆవిష్కరించారు. స్వయం సహాయక బందాల మహిళలు రోజూ తరగతులకు హాజరై, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జగన్మోహనరావు, నోడల్ అధికారి మధుసూదనరావు, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ, పర్యవేక్షకులు కొణిదల మనోరంజన్, ప్రసాద్,వెంకటస్వామి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్‌పి దామోదర్‌కు బొకే అందజేస్తున్న కె శ్రీనివాసరెడ్డి

ఎస్‌పిని కలిసి రెడ్‌క్రాస్ సభ్యులు

ప్రజాశక్తి-దర్శి

ఎస్పీ దామోధర్‌ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఎగ్జిక్యూటివ్ మెంబర్, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్‌లు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దర్శి ఏరియాలో శాంతిభద్రతల గురించి ఎస్‌పి అడిగి తెలుసుకున్నారు.

పరుపులు అందజేస్తున్న టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ లక్ష్మీ

విద్యార్థులకు పరుపులు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

స్థానిక కురిచేడు రోడ్‌లోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సొంత నిధులతో విద్యార్థులకు 100 పరుపులను శనివారం పంపిణీ చేశారు. అనంతరం క్లాస్ రూమ్‌కు వెళ్లి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ, మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, స్కూల్ ప్రిన్సిపాల్ హసీనాబాను, అధ్యాపకులు, విద్యా కమిటి చైర్మన్ అనూష, విద్యార్థులు ఉన్నారు.

మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-దర్శి

ఎఐవైఎఫ్ రాష్ట్ర 22 మహాసభలు శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6, 7, 8, 9తేదీల్లో జరుగుతున్నాయని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ కరుణానిధి, పి ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర మహాసభల కరపత్రాలను గుజ్జుల సరళదేవి భవన్ సిపిఐ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. పాలకవర్గ విధానాల వల్ల దేశంలో నిరుద్యోగత పెరిగిపోతుందని అన్నారు. ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. సమగ్ర యువజన విధానం, భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం, నూతన పరిశ్రమల్లో యువతకు ఉపాధి కల్పించాలని, డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ రామాంజి, స్టాలిన్, ప్రకాష్, యశ్వంత్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

తెలుగుదేశం యువ నాయకులు కడియాల శివ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు, మిఠాయి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కల్లూరు సుబ్బు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మారం శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల సుబ్బారావు, కాత్రేడి నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకారిస్తా : బూచేపల్లి

ప్రజాశక్తి-తాళ్ళూరు

మండలంలోని బొద్దికూరపాడు ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శాసన సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. పాఠశాల్లోని 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ పుస్తకాలను జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఆయన పంపిణీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు సక్రమంగా లేవని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, ఉన్నతాధికారులతో మాట్లాడి బాగు చేయిస్తామన్నారు. లేకపోతే తన సొంత నిధులతో పూర్తి చేస్తామన్నారు. నాడు-నేడు కింద మధ్యలో ఆగిపోయిన బిల్డింగ్‌ను జిల్లా పరిషత్ నిధుల ద్వారా పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు. జెడ్‌పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి కృషితో తన స్వగ్రామమైన బొద్దికూరపాడులో ఉన్న పాఠశాలకు అన్నివిధాలకు తాము సహకరిస్తామన్నారు. ముందుగా మాజీ శాసనసభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో అనారోగ్యంగా ఇంటి దగ్గర ఉన్న మాజీ సర్పంచి పులి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కోటయ్య, నారాయణమ్మను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీ పోచం మధుసూదనారెడ్డి, మాజీ సింగల్‌విండో అధ్యక్షుడు, పులి ప్రసాద్‌రెడ్డి, సర్పంచులు మందా శ్యామ్‌సన్, చెమట సుబ్బారావు, ముచ్చుమారి బ్రహ్మారెడ్డి, హెచ్‌ఎం సుబ్బారావు, పులి రామిరెడ్డి, అంజిరెడ్డి, యోగిరెడ్డి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న శివప్రసాదరెడ్డి

దొనకొండ : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బూచేపల్లి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టడీ మెటీరియల్‌ను జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ళుగా ప్రభుత్వం పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని తెలిపారు. పేదలకు ట్రస్టు తరుపున ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యమైన స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఒలు సాంబశివరావు, షేక్ అమీర్, వైసిపీ మాజీ కన్వీనర్ కృష్ణరెడ్డి పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం అందేలా చూడాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం

ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న మినుము, వరితోపాటు ఇతర పంటలు కోల్పోయిన రైతులందరికీ నష్టపరిహారం అందేలా చూడాలని ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పూర్తిగా పంట దెబ్బతిని నష్టపోయారని అన్నారు. నష్టపరిహార అంచనాల్లో అవకతవక లేకుండా చూడాలని సూచించారు. మండల పరిషత్ నిధుల నుంచి సిఎస్ పురం, కోవెలంపాడు పంచాయతీల్లో స్మశానాల అభివృద్ధికి రూ.25లక్షలు మంజూరు చేస్తూ తీర్మానం చేశామని అన్నారు. చెన్నపునాయనపల్లి, వెంకటాయ చెరువు, గుంతచిన్నంపల్లి గ్రామాల్లో వాటర్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. చెన్నప్పనాయనిపల్లిలో డ్రైనేజీ నిర్మాణకు రూ.20లక్షలు ఆమోదిస్తూ తీర్మానం చేశారు. నాడు-నేడు ద్వారా 27 పాఠశాలల్లో పనులు నిలిచిపోయినట్లు ఎంఇఓ ప్రసాద్‌రావు తెలిపారు. ఏకనాపురం, రేగులచిలక గ్రామాల్లో పాఠశాలలు పెచ్చులూడిపోయి ప్రమాద కరంగా ఉన్నట్లు తెలిపారు. బోయమడుగులలో త్రీఫేస్ కరెంటు ఇవ్వాలని సర్పంచ్ బోట్ల చిరంజీవి సభలో ప్రస్తావించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.కోటి వరకు ప్రతిపాదనలు పంపించేందుకు అవకాశం ఉందని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మోహన్‌రావు తెలిపారు. పశుగ్రాసం పెంచుకునే రైతులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటికే 170 దరఖాస్తులు అందినట్లు పశువైద్యాధికారి మునీర్ తెలిపారు. సిఎస్ పురం నుండి కనిగిరి, పామూరు వెళ్లేందుకు మధ్యాహ్నం 3నుండి సాయంత్రం 5గంటల వరకు బస్సు లేక ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు సభలో ప్రస్తావించారు. ఎంపిపి జోక్యం చేసుకొని ఆర్‌టిసి డిపో మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. మండలంలో ఇఓఆర్‌డి లేకపోవడం వల్ల గత ఎనిమిది నెలలుగా చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వి బైలు, బోయమడుగుల, కె అగ్రహారం సర్పంచులు దుద్దేల వెంగళరావు, చిరంజీవి, లక్ష్మీనారాయణ సభలో ప్రస్తావించగా ఇఓపిఆర్‌డిని నియమిస్తామని ఎంపిపి అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి క్రమంలో ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టవద్దని, అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చెప్పినట్లు ఎంపిపి సభలో ప్రస్తావించారు. అధికారులందరూ పార్టీలకతీతంగా సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రంగసుబ్బారాయుడు, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దేవకృపవరం, ఎపిఓ వాక్యావతి, ఇరిగేషన్ ఎఇ వినయ్, ఎంఇఓ రాజాల కొండారెడ్డి, ఎపిఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ఎం వెంకటేశ్వర్లు

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి - పీసీపల్లి

స్థానిక ప్రభుత్వ కళాశాల నందు విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్ఐ జి కోటయ్య శనివారం అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలు, రోడ్ ప్రమాదాలు, మాదకద్రవ్యాలు వలన కలిగే నష్టాలు, ఇతర నేరాల గురించి వివరించారు. వాటి బారిన పడకుండా ఏ విధంగా ఉండాలో తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించుకునేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయ్ శంకర్, మండల విద్యాశాఖ అధికారి ఆర్ శ్రీనివాసులు, పిసి పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ జి కోటయ్య

కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న తిరుపతిరెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రికి విరాళం

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం హనుమంతునిపాడు మండల తెలుగుదేశం ఆధ్వర్యంలో రూ.2లక్షల విరాళాలను సేకరించారు. సేకరించిన విరాళాలను తెలుగుదేశం మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ తమిమ్ అన్సారియా, శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అమరావతి గ్రౌండ్ నందు చెక్కును చీకటి వెంకటసుబ్బయ్యతో కలసి అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం ఎస్సీ సెల్ నాయకులు మాసిపోగు ఎర్రయ్య పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

డిగ్రీ కళాశాల్లో రంగోలీ పోటీలు

ప్రజాశక్తి-దర్శి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత, మహిళా సమానత్వం, లింగ ఆధారిత హింస నిర్మూలనపై రంగోలి పోటీలు శనివారం నిర్వహించారు. పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి రమణ మాట్లాడుతూ లింగ ఆధారిత హింసను నిర్మూలించడం సమాజ అభివృద్ధికి సమాజంలో ఆవశ్యకమైనదని అన్నారు. సిహెచ్ ప్రవీణ, కోఆర్డినేటర్ మహిళా సాధికారత సెల్వి సుజాత, జువాలజీ కాంట్రాక్ట్ లెక్చరర్ బి షోరేలమ్మ, కాంట్రాక్ట్ లెక్చరర్ ఇన్ కామర్స్ పాల్గొన్నారు.

పిఎంసి సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం కాశిరెడ్డి

పాఠశాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఆది ఆంధ్ర పాఠశాల అభివృద్ధికి పిఎంసి కృషి చేయాలని హెచ్‌ఎం గాయం కాశిరెడ్డి కోరారు. పాఠశాల యాజమాన్య కమిటి సమావేశం శనివారం నిర్వహించారు. పాఠశాల్లో మౌలిక వసతుల కల్పనకు చైర్మన్, వైస్‌చైర్మన్‌లతో పాటు కమిటీ సహకరించాలని కోరారు. విద్యార్థులు పాఠశాలకు సమయానికి వచ్చే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. బోధన అనంతరం ఇంటి వద్ద హెూంవర్క్ చేయించేందుకు శ్రద్ధ తీసుకొవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యే ఆయుధమని, విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ ఎన్ రూతు, వైస్‌చైర్మన్ తిరుపతమ్మ, ఉపాధ్యాయులు ఎస్‌కెజి మస్తాన్, రహీం పాల్గొన్నారు.

7నుంచి ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-దర్శి

విద్యుత్ చార్జీల (టారిఫ్) ప్రతిపాదనలపై ఈ నెల 7, 8, 10 తేదీల్లో ఎపి విద్యుత్ నియంత్రణ మండలి వ్యక్తిగతంగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు డిఇ పి శ్రీనివాసులు తెలిపారు. ఎపిఇఆర్‌సికి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికపై 7, 8తేదీలలో విజయవాడ బృందావనం కాలనీలోని ఏ- కన్వెన్షన్ సెంటర్‌లో, 10న కర్నూలు ఎపిఇఆర్‌సి కార్యాలయంలో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలోని భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు యం.వేదవతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎంఈవో భూదాటి సుధాకరరావు పాల్గొని లూయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా సుధాకరరావు మాట్లాడుతూ లూయి బ్రెయిలీ చూపులేని వారి జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడని, బ్రెయిలీ లిపిని కనుగొన్న మేధావి అన్నారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు సమకూర్చిన నోటు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు సత్రంబడి పాఠశాలలోని విద్యార్థులకు పంచిపెట్టారు. రమేష్ బాబు మాట్లాడుతూ ఇలాంటి మహనీయులను గుర్తుచేసుకొనే కార్యక్రమాలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, సత్రంబడి పాఠశాల ఉపాధ్యాయులు ధనలక్ష్మి, అన్నపూర్ణ, జి.కొండమ్మ, సువర్చల, షేక్ మస్తాన్ వలి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శింగరాయకొండ: శింగరాయకొండ మండలం స్థానిక

చిన్నారులకు నోట్‌పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

ఆర్‌ఎస్ పాఠశాల ప్రాంగణంలో ఉన్నభవిత కేంద్రంలో శనివారం ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో జయమణి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో గడపటం ఆనందంగా ఉందన్నారు. జీవితంలో విజయాలకు అంగవైకల్యం ఆటంకం కాదని, బ్రెయిలీ లిపిలో చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్ళాలని అన్నారు. హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కలెక్టర్ అమలు చేస్తున్న బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ఉపాధ్యాయులు గాయత్రి, షేక్ భానులను శాలువాతో సన్మానించారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎంపీడీవో జయమణిని సన్మానించారు. గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు బచ్చు కోటేశ్వరరావు విద్యార్థులకు దుప్పట్లు సమకూర్చగా శ్రీనివాస్‌రెడ్డి చిన్నారులకు మరియు వారి తల్లిదండ్రులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్ పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, కండక్టర్ బ్రహ్మయ్య, భవిత కేంద్రం సిబ్బంది పి.రామిరెడ్డి, టి.కోటయ్య పాల్గొన్నారు.

భట్టిప్రోలు: లూయిస్ బ్రెయిలీ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టిప్రోలులోని అద్దేపల్లి భవితా సెంటర్లో ఎంఈఓ నీలం దేవరాజ్ పాల్గొని లూయిస బ్రెయిలీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి ప్రత్యేక విద్యా విధానాన్ని అందజేస్తున్న ఐఐటి ఉపాధ్యాయులు మీరు ఇవాంజెలిన్ మరియు రత్నాకర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, పండ్లు, ఫలహారాలు స్వీట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.హవీలా ప్రశాంతి, శ్రీలత, భువనేశ్వరి, సునీత, భట్టిప్రోలు శ్రీనివాసరావు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కళ్లజోడు అందజేస్తున్న దృశ్యం

కళ్ళ జోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ: శింగరాయకొండ మండలం పాతశింగరాయకొండ హైస్కూల్‌లో శనివారం రావూరి వినీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ చేశారు. శింగరాయకొండ పీహెచ్‌సి విద్యాధికారి నన్నం వంశీధర్ కళ్ళజోళ్ల పంపిణీ చేశారు. రావూరి వినీలా ఫౌండేషన్ తరుపున చంద్రశేఖర్, ఆప్తాలా జీస్ట్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్.పద్మజ, పీహెచ్‌సి నుంచి మహేంద్ర, సుభాకర, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాసభలకు తరలిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-అద్దంకి : అద్దంకి యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో కాకినాడలో జరుగుతున్న యుటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు ప్రత్యేక వాహనాలలో అద్దంకి నుంచి భారీగా ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. ఈ వాహనాలను జిల్లా నాయకులు జె.బాబురావు, బి.చంద్రశేఖర్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సోమేపల్లి హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వం కలిగిన ఉపాధ్యాయ యూనియన్ యుటిఎఫ్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అద్దంకి మండల అధ్యక్షులు రామారావు, ప్రధాన కార్యదర్శి బి.పూర్ణచంద్రరావు, డి.రామాంజనేయులు, రాజశేఖర్ గంగాధర్, కేశవరావు, హనుమంతరావు, కోటి, ఆంజనేయులు, శ్రీను, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-అద్దంకి : సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకలు అధికారులు కమిషనర్‌కు మర్యాదపూర్వకంగా దేవస్థానంలోకి ఆహ్వానించి అనంతరం స్వామివారి దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శనగలో తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పంగులూరు

శనగ పైరులో ఎండు తెగులు ఉన్నట్లు గుర్తించామని, భూమిలో శిలీంద్రాల ద్వారా ఈ తెగులు విస్తరిస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్ వర్మ, డాక్టర్ రమేష్ అన్నారు. మండలంలోని చందలూరులో శనగ పైరును ఆశించిన ఎండు తెగులను లామ్ ఫామ్ శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్ వర్మ, డాక్టర్ సృజనీరావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రమేష్‌లు స్థానిక రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. దీర్ఘకాలికంగా భూమిలో ఒకే పేరు సాగు చేయటంతో ఇలాంటి తెగుళ్ల ఆశించే అవకాశం ఉందన్నారు. ఈ తెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలన్నారు. మెట్ట పైర్లు సాగు చేసే రైతులు తొలకరిలో పచ్చి రొట్టె ఎరువుగా జనుము పైరు వేసి, 20 రోజుల వ్యవధిలో దున్నివేయటం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. దీనితోపాటు సాగుకు ముందు విత్తన ఎంపిక, విత్తన శుద్ధి చేయడం అవసరమని సూచించారు. ట్రైకో డెర్మా వీరిడి తో పాటు వేప పిండి 100 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి బాగా మగ్గిన అనంతరం దుక్కిలో వేసి దున్నటం వలన తెగులు సోకే సిలింద్రాలు నశించి వైరుకు మేలు చేస్తాయని శాస్త్రవేత్తలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు కె.వి సుబ్బారావు, పెంట్యాల రామలింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

శనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

రెవెన్యూ సదస్సులు విజయవంతం

ప్రజాశక్తి - నగరం

నగరంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ప్రజల నుంచి విశేష స్పందన పొందాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, సర్పంచ్, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. సదస్సులో మొత్తం 233 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో 101 సమస్యలు పరిష్కరించబడినట్లు తహశీల్దార్ జి.నాంచారయ్య తెలిపారు. ప్రజల సమస్యలను తొందరగా పరిష్కరించడంలో రెవెన్యూ సదస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరం సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, ఎల్.గుడారెంకాయ పాల్గొన్నారు.

భట్టిప్రోలు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ మేక శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని గొరిగిపూడి గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు రకాల భూ సమస్యలపై అర్జీలను అందజేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు కోసం ఏర్పాటు చసిన ఈ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీలైనంతవరకు రైతుల అందజేసిన దరఖాస్తులను అప్పటికప్పుడే నమోదు చేసి వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరికపాటి మల్లిక వెంకటేశ్వరరావు, కార్యదర్శి గోలి శ్రీనివాసరావు, ఆర్ఐ ఫణి కుమార్, వీఆర్వో పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు కోర్టు కాంప్లెక్స్ భవనం ఏర్పాటుకు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులోని గోదామును జిల్లా జడ్జి భారతి శనివారం పరిశీలించారు. భవనాలు శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో నూతన కోర్టు భవనం ఏర్పాటు విషయమై హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా జడ్జి పరిశీలనకు వచ్చారు. జిల్లా జడ్జి వెంట సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి, జూనియర్ జడ్జి శాంతి, న్యాయవాదులు సత్యనారాయణ, సురేంద్ర, రమేష్ బాబు, సాల్మన్, రమణి, ఆర్‌అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జడ్జి భారతి

మంత్రి రవికుమార్ పరామర్శ

ప్రజాశక్తి-బల్లికురవ

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు రావులపల్లి గోవింద్ కుటుంబాన్ని మంత్రి రవికుమార్ పరామర్శించారు. మండలంలోని ఎస్ఎల్ గుడిపాడులోని వారి గృహంలో గోవింద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాగోగుల్లిన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆ గ్రామంలోని కృష్ణమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో తన ఆరోగ్య పరిస్థితిని కూడా ఇంటికి వెళ్లి వాకబు చేశారు. మంత్రి వెంట టీడీపీ సీనియర్ నాయకులు మల్లీ నీడి గోవిందరావు, కొండేటి ఇజ్రాయిల్, టిడిపి నేతలు ఉన్నారు.

వెరిఫికేషన్‌కు సహకరించాలి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మండల పరిధిలోని హెల్త్ పెన్షన్లను వచ్చే వారంలో వెరిఫికేషన్ చేయనున్నట్లు ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. మండల పరిధిలో మొత్తం అనారోగ్య కారణాల వలన హెల్త్ పెన్షన్ పొందుతున్న 30 మంది లబ్ధిదారులను జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన వైద్య బృందం పరిశీలన చేసి రిపోర్టులు ఇస్తారని ఆయన తెలిపారు. ఏ రోజులలో పరిశీలనకు వచ్చేది తెలియజేస్తారని లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. ఈ మెడికల్ బృందాలు రోజుకు 25 మంది లబ్ధిదారులను పరిశీలించి రిపోర్టులు అందజేస్తారని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా వైద్య బృందం వచ్చే తేదీని తెలియజేస్తామని తెలిపారు.

మోడల్ టెస్టు పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో రోటరీ పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు సౌజన్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ఏజీ షేక్ మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి, న్యాయవాది గృహలక్ష్మీ, గుంజి హనుమంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలంలోని తూమాడు, కె. బిట్రగుంట, నందనవనం కామేపల్లి గ్రామాల్లో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ గ్రూపులకు సబ్సిడీపై ఇచ్చిన యంత్ర పరికరాలను ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు పరిశీలించారు. పూర్తి ధర వివరములు, లోను కట్టిన వివరాల గురించి సంబంధిత గ్రూపు సభ్యులను అడిగి తెలుసుకున్నారు. యంత్ర పరికరాల వినియోగం మరియు ప్రయోజనాల గురించి చర్చించారు. గ్రూపు ద్వారా సబ్సిడీపై పొందిన యంత్రాల ద్వారా సన్న, చిన్న కారు రైతులకు ఎక్కువ సర్వీస్ చేయాలని, వచ్చిన ఆదాయంతో లోను నగదును చెల్లించుకుంటూ మిగిలిన నగదును పొదుపు చేసుకోవాలని గ్రూపు సభ్యులకు తెలియజేశారు. గ్రూపు సభ్యులు తప్పనిసరిగా బ్యాంకు నిర్దేశించిన వాయిదాల ప్రకారం తప్పనిసరిగా లోను నగదును చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి శ్రీలేఖ, గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలో వెల్లటూరు విద్యార్థికి ప్రథమ స్థానం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

బాపట్లలో జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో వెల్లటూరు ఉన్నత పాఠశాల విద్యార్థికి ప్రథమ స్థానం లభించింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం కె.అరుణ్ కుమారి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో వెల్లటూరు పాఠశాల విద్యార్థి దున్న సురేష్ ప్రథమ స్థానం సాధించడం పట్ల ఆమె అభినందనలు తెలిపారు. అలాగే విజేతలకు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు. శిక్షణ ఇచ్చిన జి.మురళీ మోహన్, సుధాకర్, శ్రీనివాసరావు, సుభానిలను ఉపాధ్యాయులును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సిఓ నాగిరెడ్డి, ఎస్టేట్ బాబు, శివరామకృష్ణ, రామారావు, శైలజ, ఆశాలతా తదితరులు ఉన్నారు.

నేడు 'దాచూరి' మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

మాజీ శాసనమండలి సభ్యులు దాచూరి రామిరెడ్డి స్మారక రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఒంగోలు నెల్లూరు బస్టాండ్ సమీపంలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ శిబిరంలో బిపి, షుగర్,ఫిట్స్, పక్షవాతం కలిగిన రోగులకు 2 నెలలకు అవసరమైన మందులు కేవలం రూ .200 కే అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ మెడికల్ క్యాంపులో వివిధ విభాగాల్లో అనుభవజ్ఞులైన ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ, డాక్టర్ బి.హరిబాబు,డాక్టర్ యల్.జాన్ రిచర్డ్స్, డాక్టర్ చాపల వంశీకష్ణ, డాక్టర్ ఎస్.ధీరజ్ బాబు, డాక్టర్ ఎస్. సందీప్ ప్రకాష్, డాక్టర్ జి.చైతన్య, డాక్టర్ ఎం.శరత్, డాక్టర్ కొల్లా భారతి,డాక్టర్ ఎస్కె.సమీర్ శర్మ, డాక్టర్ రంజిత్ బాషా, డాక్టర్ రవితేజ, డాక్టర్ సుందర్ ప్రసాద్ తదితరులు పాల్గొని అవసరమైన వైద్య సేవలు అందించనున్నట్లు వివరించారు. ఈ పాటికే వైద్యం పొంద ుతున్న రోగులు బిపి, షుగర్ వంటి రక్త పరీక్షలు చేయించుకుని ఆయా రిపోర్టులత ోపాటు, పాత మందుల చీటీలతో వైద్యశిబిరానికి రావాలన్నారు. విధంగా కొత్తగా వచ్చే వారు వైద్య పరీక్షలు చేయించుకొని ఆ రిపోర్టు, వాడే మందుల చీటీ, ఆధార్ కార్డు తెచ్చుకోవాలన్నారు.

మంత్రి గొట్టిపాటి నివాళి

ప్రజాశక్తి- బాపట్ల

హైకోర్టు న్యాయవాది, టిడిపి నాయకుడు కామేపల్లి కషి బాబు మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బాపట్ల మండలం నరసాయపాలెంలో ఇటీవల మృతిచెందిన కృషి బాబు కుటుంబ సభ్యులను మంత్రి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కష్ణ బాబు చిత్రపటం పూలమాలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు ముఖ్యమంత్రి ఎన్టిఆర్ హయాం నుంచి టిడిపి అభివద్ధికి కషి బాబు ఎంతో కషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని తులసీరామ్, మాజీ ఎంపీపీ మానం విజేత పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' అమలులో జాప్యం అన్యాయం

ఐద్వా రాష్ట్ర నేత శ్రీనివాస కుమారి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర నేత డి.శ్రీనివాస కుమారి

కూటమి ప్రభుత్వం గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలులో జాప్యం చేయడం అన్యాయమని ఐద్వా రాష్ట్ర నేత డి.శ్రీనివాస కుమారి విమర్శించారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లాస్థాయి విస్తృత సమావేశం ఊసా రాజ్య లక్ష్మి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస కుమారి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి ఓట్లు పొందిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గడచిన ఏడు నెలల కాలంలో దీపం పథకం తప్ప మిగిలినవి అమలు చేయలేదన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో ప్రస్తావన లేదన్నారు. తల్లికి వందనం పేరుతో ఒక ఇంట్లో ఎంతమంది చదువుకునే బిడ్డలు ఉన్నా ఒక్కొక్కరికి ఏడాదికి 15,000 చొప్పున ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరానికి వాయిదా వేయటం అన్యాయమన్నారు. మహాశక్తి పేరుతో 18 నుండి 56 సంవత్సరాల లోపు వారు ఇంట్లో ఎంతమంది మహిళలు ఉండే వారికి నెలకు రూ.1,500 చొప్పున ఇస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారో ప్రభుత్వం చెప్పట్లేదన్నారు. కొత్త నూతన మద్యం పాలసీ పేరుతో విచ్చలవిడి మద్యం అమ్మకాలకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హింసపై ఆవేదన చెందిన నేటి ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి హింస లేని సమాజాన్ని సాధిస్తామని గొప్పలు చెప్పి హింస, అకత్యాలు కారణమైన మద్యం, మత్తు పదార్థాలకు అడ్డుకట్ట వేయకపోవడం దుర్మార్గమన్నారు. సిఐటియు జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి మాట్లా డుతూ సమాజంలోని దురాచారాలను ఎదుర్కొని మహిళలు ముందుకు పోతుంటే, కేంద్ర రాష్ట్ర పాలకులు మాత్రం సనాతన వాదాన్ని నెత్తికెత్తుకుని మహిళల చైతన్యాన్ని పాతాళానికి తొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సమాజంలో సమానత్వాన్ని, మహిళా హక్కులు, సాధికారతకు అవకాశం కల్పిస్తున్న భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా చోప్పించాలని పాలకులు ఆలోచించటం అనాలోచితమన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గత కార్యక్రమాల సమీక్షను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టగా కార్య కర్తలు చర్చించి ఆమోదించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు విస్తతంగా నిర్వహించాలని, మహిళలకు సామాజిక రాజకీయ అవగాహన పెంచేందుకు శిక్షణ తరగతులు నిర్వహిం చాలని నిర్ణయించారు. తొలుత ప్రజాతంత్ర ఉద్యమాల్లో పనిచేస్తూ ఇటీవల మరణించిన వారికి జిల్లా నాయకురాలు కె. లక్ష్మీ ప్రసన్న సంతాపాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా నాయకులు ఎస్కె.నాగూర్ బి, జి.ఆదిలక్ష్మి, కె.రాజేశ్వరి, ఎస్కె బషీరా, ఎస్కె ఖాదరున్నీసా, జి.భానుమతి, పి.రత్న, కె.శాంత కుమారి, ఎస్కె.షమీల, ఎస్కె.మదారమ్మ, బి.రంగమ్మ, బి.పెద్దగోవిందమ్మ, ఎస్డి. రమీజ,కె. ధనలక్ష్మి. బి.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సంతాప సభలో మాట్లాడుతున్న సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య

శామ్యూల్ మృతి ఉద్యమాలకు తీరని లోటు

అంత్య క్రియల్లో పాల్గొన్న నేతలు

ప్రజాశక్తి - కర్లపాలెం

సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి జంగం శామ్యూల్ మతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన శామ్యూల్ అంత్య క్రియలు ఆయన స్వగ్రామమైన కర్లపాలెం మండలం ప్యార్లిపాడులో వనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు, కార్మిక సంఘ నాయకులు ,కార్యకర్తలు, ఆశ ,అంగన్వాడీ సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు శ్యామూల్కు ఘనంగా నివాళులర్పించారు. ఎర్రజెండాలు పట్టుకుని, కమ్యూనిస్టు, అంబేద్కర్ పాటలతో అంతిమయాత్ర నిర్వహించారు. తొలుత శామ్యూల్ ఇంటి వద్ద సిఐటియు జిల్లా నాయ కుడు తిరుమల రెడ్డి అధ్యక్షత సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ ఆర్టిసి గ్యారేజీలో పనిచేస్తూ నిరంతరం ఎర్రజెండా కింద ఉన్న కార్మికుల సమస్యలపై కషి చేసిన వ్యక్తి శామ్యూల్ అని తెలిపారు. ఆర్టిసిలో ఉద్యోగం చేస్తూ ఈ ప్రాంతంలో అనేక రంగాల సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందిచడంలో శామ్యూల్ కృషి మరువలేనిదన్నారు. ఆర్టిసి పరిరక్షణ కోసం జరిగిన ఉద్యమాలలో ముందున్నారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ శామ్యూల్ చనిపోవడం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. శామ్యూల్ సిఐటియు నాయకుడుగా ఉంటూ నిరంతరం కార్మికుల సమస్యలు, దళితుల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి తో కృసి చేసేవాడన్నారు. శ్యామూల్ తన తుది శ్వాస వరకూ ఎర్రజెండాను వదలకుండా ఎర్రజెండా పక్షాన నిలబడిన కార్మికులు, కర్షకులు, కూలీలు ,పేదలు ,దళితులు, ఈ కార్యక్రమంలో ఆర్టిసి బాపట్ల డిపో డిఎం శ్రీమన్నారాయణ , ఆర్టిసి గ్యారేజ్ ఇన్ఛార్జి రామకష్ణ, ఎస్డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఎన్ఎంయు నాయకులు వైయస్.రావు, జగన్ ,సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. మణిలాల్,సిహెచ్. మజుందర్, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి. కృష్ణమోహన్, సిపిఎం నాయకులు కె.శరత్ ,ఎం.కుమార్, ఎన్.బాబూరావు ,జి. సుధాకర్, పి..కొండయ్య ,ఎం. వసంతరావు ,నూతలపాటి కోటేశ్వరావు, ఎస్,రామరాజు, బి.అగస్టిన్ ,మనోజ్ కుమార్,సుబ్బారావు, బుచ్చిరాజు, వై. శ్రీనివాస్, నిరంజన్ , నాగరాజు, రవి కిరణ్ ,లక్ష్మణరావు ఝాన్సీ ,సుభాషిణి, రాధిక, అనూష తదితరులు పాల్గొన్నారు.

'డొక్కా సీతమ్మ' ప్రారంభం

జూనియర్ కళాశాలల విద్యార్థుల కోసం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఇంటర్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించాలన్న ఆలోచనలో భాగంగా ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు తన నియోజకవర్గాల్లో ఈ పథకాన్ని ప్రారంభించారు.

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ అమిత్ షా కేంద్రమంత్రి గా రాజీనామా చేయాలని వామపక్షాలు, దళిత బహుజన ప్రజాసంఘాల ఆద్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్షా అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ చేసిన అహంకారపూరిత, అవమాన పూరిత వ్యాఖ్యలు భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించడమేనని,ఈ వ్యాఖ్యలు యాదచ్ఛికంగా చేసినవి కాదు, ఉద్దేశ్య పూర్వకంగా చేసినవే అని వామపక్ష, దళిత, బహుజన ప్రజాసంఘాల నేతలు ఈసందర్భంగా పేర్కొన్నార.

నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా పింఛన్లను పరిశీలించారు. సదరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించనున్నారు. ఇందుకోసం వైద్య బందాలను నియమిస్తున్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక రూపొందించి వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు చేయనున్నారు. ఇటీవల బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఒక్కోక్క సచివాలయం పరిధిలో నమూనా సర్వే జరిపారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో ఫించన్లు పొందుతున్నట్లు తేలింది.

ఇసుక అక్రమ తవ్వకాలు, తరలింపులు జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదనిముఖ్యమంత్రి చంద్రబాబు, జిల్లా అధికారులు హెచ్చరిస్తున్నా ఇసుక అక్రమ రవాణాను నిలువరించలేకపోతున్నారు.అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నేతల ప్రమేయంతోనే ఇసుక తరలిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.బాపట్ల జిల్లాలో ఇసుక అక్రమ తరలింపులో అధికార పార్టీ నేతల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరులో ఓ జెసిబిని తగలబెట్టారు.ఈ నేపథ్యంలో విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరించిన రెవెన్యూ అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. చీరాల తహశీల్దార్ కె.గోపికష్ణకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. చీరాల ఆర్ఐ కె.నాగ కుమార్, తోటవారిపాలెం విఆర్ఓ ఎస్ శివరామిరెడ్డి, బోయినవారి పాలెం విఆర్ఓ తులసీరావులను సస్పెండ్ చేశారు. ఇసుక అక్రమ తవ్వకాలు, తరలింపులు అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేశారు.

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రాంతీయ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన ప్రజాప్ర పతినిధులు ఈ సదస్సుల్లో పాల్గొని తమ నియోజకవర్గాల్లో నెలకొన్న కీలక భూ సమస్యలను మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. అద్దంకి నియోజకవర్గం భూ సమస్యలను సీసీఎల్ఏ అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన ఇళ్లను క్రమబద్ధీకరించాలని కోరారు. ఇనాం, ఎస్టేట్ భూములకు సంబంధించి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు.

బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడుతున్న అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు చేతికందే దశలో కురుస్తున్న ఈ వర్షాల కారణంగా వరి పండించిన రైతులు, మెట్ట రైతులు నష్టపోయారు. వ్యవసాయశాఖ అధికారులు పంటల నష్టం గురించి అంచనాలు రూపొందించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి పంట నష్టపరిహారం ఇప్పించాల్సి ఉంది.

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా